





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 9, మే, 2025




- 8 మంది మావోయిస్టుల మృతి?
- మృతుల్లో చంద్రన్న, బండి ప్రకాష్?
- ఐఈడి పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు మృతి
- ఎన్కౌంటర్ ను ధ్రువీకరించని పోలీసులు

# ఊసూరు బ్లాక్‌లో భారీ ఎన్కౌంటర్



మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్స్



హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆర్ఎస్ఐ రణధీర్



చంద్రన్న బండి ప్రకాష్



చంద్రన్న దళం ఖతం?


వివరాలు 2 లో..


చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- గత 16 రోజులుగా తెలంగాణ ఛత్తీస్గడ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టలపై భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం వేటను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం ఉదయం బీజాపూర్ జిల్లా హెూసూర్ బ్లాక్ లోని లంకపల్లి గ్రామానికి దగ్గరగా ఉన్న అడవుల్లో తెలంగాణ గ్రేహౌండ్స్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ఐఈడీ ను పేల్చడంతో ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు మృతి చెందారు.ఒక ఆర్ఎస్ఐ గాయపడ్డారు. అనంతరం జరిగిన ఎదురుకాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లుగా సమాచారం. మృతుల్లో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ కూడా ఉన్నట్లుగా తెలుస్తోంది.



# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు



- వైద్యంపై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు
- 11 వేల 600 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం
- 90 ట్రామా సెంటర్లు 450 కోట్ల రూపాయలతో ఏర్పాటు
- రఘునాథపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల, పొంగులేటి


5లో






## రూ.2.75లక్షల విలువగల గంజాయి పట్టివేత

వివరాలు తెలిపిన సిఐ నాగరాజు


2లో


అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)- అక్రమంగా తరలిస్తున్న 2.75లక్షల విలువ చేసే గంజాయిని స్థానిక పోలీస్‌లు గురు వారం పట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సరఫరా చేస్తున్న వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న గంజాయిని సిఐ నాగరాజు మీడియా ముందు హాజరు పర్చి వివరాలు తెలిపారు.



## ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి యూ డిఐఎస్ఇం పోర్టల్ నందు నమోదు అవ్వాల్సిందే

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్


3లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం 9, మే, 2025

## ఊసూరు బ్లాక్ లో భారీ ఎన్కౌంటర్

మొదటి పేజీ తరువాయి

లంకపల్లి కొండలపై గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా వారిని చూసిన మావోయిస్టులు డైరెక్షనల్ మైన్‌ను పేల్చి బలగాలపై కాల్పులు జరిపారని పేలుడులో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ సందీప్ పవన్ కళ్యాణ్ శ్రీధర్‌లు అక్కడికక్కడే మృతి చెందారు.ఎదురుకాల్పుల్లో అమరులైన జవానుల పార్థివ దేహాలను హెలికాప్టర్ ద్వారా వరంగల్ ఎంజీఎం వైద్యశాలకు తరలించారు.గాయపడిన ఆర్ఎస్ఐ రణధీర్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కొరకు హైదరాబాదులోని ఏఐజి వైద్యశాలకు తరలించారు. ఎన్కౌంటర్లో అమరులైన ముగ్గురు పోలీసుల పార్థివదేహాలను డిజిపి జితేంద్ర, డిజీ స్టీఫెన్ రవీంద్ర సందర్శించి నివాళులు అర్పించారు.

### అనుమానాలు పటాపంచలు

కర్రెగుట్టలపై మావోయిస్టు పార్టీకి చెందిన అగ్ర నేతలు, కేంద్ర కమిటీ సభ్యులు చంద్రన్న, అభయ్,పార్టీకి ఆయువుపట్టు అయిన పి ఎల్ జి ఏ బెటాలియన్ నేత మోస్ట్ వాంటెడ్ మావోయిస్టులు మడివి హిడ్మా, బర్సే దేవాలతో పాటుగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన అగ్ర నాయకుడు దామోదర్‌లు తలదాచుకున్నారని, స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారని విస్తృత కూంబింగ్ తో మావోయిస్టులు కర్రెగుట్టల నుండి తప్పించుకోపోయారనే ఊహాగానాలతో గత 16 రోజులుగా మీడియాలో వస్తున్న వార్తలతో కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. ఊహాగానాలను పక్కకు పెట్టి భద్రతా బలగాలు తమ పని తాము చేసుకుంటూ గర్రెగుట్టల ప్రాంతాన్ని స్వాధీనం చేసుకొని మావోయిస్టులను అక్కడినుండి ఏరి వేయడమే లక్ష్యంగా గత 16 రోజులపాటు పని చేశాయి. దీని ఫలితంగానే మావోయిస్టులు కర్రెగుట్టలపై నుండి జారుకునే ప్రయత్నంలో బలగాలకు చిక్కుతున్నారు. గురువారం జరిగిన ఎన్కౌంటర్లో కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న ఉన్నాడని వార్తలు రావడంతో ఊహాగానాలకు చెక్ పడినట్లు అయింది. అయితే ఎన్కౌంటర్ గురించి అధికారికంగా ఎటువంటి సమాచారం వెలువడ లేదు. ఇది తెలంగాణలో అటు బస్తర్ లో పట్టున్న అగ్ర నాయకుడు చంద్రన్న మృతిచెందితే తెలంగాణలో పార్టీ కుదేలయ్యే పరిస్థితి నెలకొంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## రూ.2.75లక్షల విలువగల గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి

నిషేదిత గంజాయిని ఏడుగురు వ్యక్తులు మూడు మోటారు సైకిళ్లపై ఊట్లపల్లి వైపు నుండి అశ్వారావుపేట వైపుకి వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వాహన తనిఖీలు చేస్తుండగా... అశ్వారావుపేట పోలీసులు భద్రాచలం రోడ్డులోని హెచ్‌పి పెట్రోలు బంకు వద్ద పట్టుకుని విచారించారు. వీరి వద్ద నుండి 5.5 కేజీల గంజాయి, ఆరు సెల్‌ఫోన్‌లు, మూడు మోటారు సైకిళ్ళు స్వాదీనపరచుకున్నట్లు తెలిపారు. పోలీస్‌లు పట్టుబడిన వారిలో అశ్వారావుపేటకు చెందిన షేక్ ఫిరోజ్ ఖాన్, గండికోట ప్రభు కుమార్, పసుపులేటి గోపీచంద్, జంగారెడ్డిగూడెంకు చెందిన పుట్టా జగదీష్, ఇర్లపాడుకు చెందిన ఆవుల సుధీర్ రెడ్డి, ఉప్పులూరుకు చెందిన తిరువీధుల కార్తీక్, హైదరాబాద్‌కు చెందిన బుల్లా సంజయ్ లు ఉండగా వీరితో పాటు పరారీలో ఉన్న గంజాయి వ్యాపారి అయిన రాము, కొంత మంది నియోగదారులు ఉన్నారని తెలిసిందని సిఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యాయతి రాజు, హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర రావు, కానిస్టేబుళ్ళు హరిబాబు, కృష్ణ ప్రసాద్, రమేష్ రావు, రామకృష్ణ, నరేష్ బాబు, భానుచందర్, వెంకటేశ్వరరావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని రోడ్లతో.. ప్రజల సొమ్ము దుర్వినియోగం

### హడావుడిగా పనులు కానిస్తున్న గుత్తేదారులు

### పర్యవేక్షణ లోపంతో అధికారుల ఇష్టారాజ్యం



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని పలు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో నాణ్యత లోపించడంతో ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతుంది హడావుడిగా పనులు కానిచ్చి పనులలో కావలసిన నాణ్యత లేకపోవడంతో ఇటీవల మండలంలో నిర్మాణం జరుపుకున్న సిసి రోడ్లు, బీటీ రోడ్లు కురుస్తున్న చిన్న చిన్న వర్షాలకి రోడ్లకు పోసిన కంకర రాళ్లు బయటికి రావడంతో రోడ్లు బీటలు బారి వర్షాలకు కొట్టుకుపోతున్నాయి. ఇటీవల మండలంలో జరిగిన కోట్ల రూపాయల వ్యాయం తో పోసిన సిసి రోడ్లు, బీటీ రోడ్లు నామమాత్రం గానే ఉన్నాయి కానీ నాణ్యతలో దమ్ము కరువైంది పనులు ప్రారంభ రోజున కనపడే సంబంధిత అధికారులు పనులు జరుగుతున్నప్పుడు ఒక్కసారి కూడా జరుగుతున్న పనులు పై నజర్ వేయడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పనులను పరిశీలిస్తే తప్ప అధికారులు పనుల వద్దకు రాకపోవడం శోచనీయం కోట్ల రూపాయల పనులు జరుగుతున్న నూటికి నూరు శాతం అధికారుల పర్యవేక్షణ లోపంతోనే గుత్తేదారులు బరదిగించి నాణ్యత లోపంతో పనులు కానిస్తున్నారని అభివృద్ధి పనులు జరిగిన గ్రామాల ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. అసలు విషయానికొస్తే ఆర్ అండ్ బి అధికారులు మండలంలో ఉన్నారా.... లేరా అనే అనుమానం కూడా వ్యక్తం అవుతుంది. ఇటీవల సంభవిస్తున్న గాలి వానలకు చెట్లు విరిగిపోయి రోడ్డుకు అడ్డంగా పడుతున్న రోజుల తరబడి రోడ్లకు అడ్డంగా ఉంటున్న విరిగిన చెట్లు ఆ మార్గంలో వెళ్లే వాహనదారులే చెట్లను తొలగిస్తుంటే ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిద్ర అవస్థలో ఉన్నట్లు అర్థమవుతుంది. మండల పరిధిలోని రామచంద్రాపురం, తాటి సుబ్బన్న గూడెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఇంటి ముందు నుండి చలమప్పగూడెం వెళ్లే రహదారికి పోసిన బీటీ రోడ్లు నూటికి నూరు శాతం నాణ్యత లేకుండా హడావుడిగా పనులు కానిచ్చి చేతులు దులుపుకున్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కావలసిన నిధులను సమకూరుస్తూ అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుడుతుంటే పలు శాఖల అధికారులు, గుత్తేదారులు, కుమ్మక్కై ఎమ్మెల్యే జారే ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు జరుగుతున్న జరగాల్సిన పనులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పనులను జరిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వేసవి శిబిరంలో సీడ్‌బాల్స్ తయారీ



**అశ్వారావుపేట, సూర్య, (మేజర్‌న్యూస్)–** స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు సీడ్ బాల్స్ తయారు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చింత, టేకు, పనస. తునికి, సపోటా వంటి వివిధ రకాల విత్తనాలను సేకరించి వాటితో సీడ్ బాల్స్ తయారు చేశారు. వీటిని వర్షాకాలంలో అటవీ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ లో కలుపు తీసి పాదులు తవ్వారు. ఈ సందర్భంగా హెచ్ఎం హరిత మాట్లాడుతూ విద్యార్థులలో వ్యవసాయం, అటవీ సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించామని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సామాజిక బాధ్యత పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, వెంకటేశ్వర్లు, పిఇటి రాజు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్



**ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కలరిస్ కంపెనీ డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు గురువారం ఇల్లందు ఏరియాలోని కోయగూడెం, జెకె–5, ఓ.సి.లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం వి.కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్ (పిపి) కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని,అలాగే ఉపరితల గనుల్లో ఎండా తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమి0చాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఓ కే.ఓ.సి. గోవింద రావు జే.కే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, డి.జి.యం. సివిల్ రవికుమార్, మేనేజర్ పూర్ణచందర్, పి.శ్రీనివాస్,పి.ఇ శివ శంకర్, క్యాలిటీ మేనేజర్ కె.రామదాస్, సర్వే అధికారి నాగేశ్వర్ రావు సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి ,సీనియర్ పిఓవి.అజయ్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అకాల వర్షం పంట నష్టం కన్నీరు పెడుతున్న రైతన్నలు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో గురువారం సాయంత్రం భారీ ఈదురు గాలులు ఉడుములు మెరుపులతో కూడిన అకాల వర్షం పడటంతో అశ్వాపురం, నెల్లిపాక సహకార సంఘ పరిధిలో అమ్మగారి పల్లి, జగ్గారం, అశ్వాపురం, మొండికుంట, నెల్లిపాక, తుమ్మలచెరువు, ఆనందపురం, బిజీ కొత్తూరు పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబోసుకున్న ధాన్యం వర్షానికి తడిపోవడం, ఈదురు గాలులతో ధాన్యం పైన కప్పిన టార్ ఫాల్స్ లేచిపోవడంతో ధాన్యం తడిచి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ నెలలో మూడుసార్లు ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు తమ పండించిన పంట చేతికి అందకపోవడంతో పాటు పంటి నష్టం రావడం వల్ల రైతులు కన్నీరు పెడుతున్నారు. ప్రభుత్వం తడిచిన ధాన్యాన్ని ఎటువంటి నిబంధనలు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని మండల పరిధిలో రైతులు తెలియజేస్తున్నారు.



## ప్రధానం వేడుకలో పాల్గొన్నఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** చింతిర్యాల గ్రామంలో పల్లెపోగు బాబు, నిర్మల దంపతుల కుమార్తె సరస్వతి ప్రధానం వేడుకలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధువుకి అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం 9, మే, 2025

## మంత్రులు పాల్గొనే సోలార్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మండల అధ్యక్షుడు మద్దిశెట్టి..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని చంద్రుగొండ మండలంలో ఈనెల 10వ తేదీన రాష్ట్ర మంత్రులు పాల్గొనే సోలార్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో పోడు భూముల వ్యవసాయదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సోలార్ కరెంట్ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేయనున్నారని ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## "ఘనంగా శిరిడి సాయి బాబా 24 వ వార్షికోత్సవం"

### అధిక సంఖ్యలో భక్తులు హాజరు

### పవిత్ర గోదావరి జలాలతో బాబాకు అభిషేకం

### శిఖరానికి సప్త జలాలతో అభిషేకం



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లక్ష్మీ దేవిపల్లి లో వేంచేసియున్న శ్రీ శిరిడి సాయి బాబా మందిరం లో 24 వార్షికోత్సవంను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజామున కాకడ హారతి తో ప్రారంభమైన పూజా,గణపతి పూజ,పుణ్యాహవచనం,బాబాకు పవిత్ర గోదావరి జలాలతో విశేష అభిషేకం,శిఖరానికి సప్త జలాలతో అభిషేకం గావించారు.మధ్యాహ్న హారతి అనంతరం సుమారు వెయ్యి మందికి అన్న ప్రసాద వితరణ గావించారు.ఈ క్రతువంతా మందిరం ప్రధాన అర్చకులు రోహిత్ శర్మ, కొండపల్లి సాయి శ్రావణ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరై పూజాది, అభిషేకాన్ని కనులారా తిలకించి ధన్యులయ్యారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు ఎరుకుల వెంకటేశ్వర్లు,వల్లపు యాకయ్య, బంగారు సాంబమూర్తి, మిరియాల కమలాకర్, అశోక్ బాబు,సాయి ప్రసాద్, కొత్త వెంకటరెడ్డి, జర్నలిస్టులు శనగ రామచందర్ రావు, చవ్వా సంతోష్ పాల్గొన్నారు.

## బెతెస్త ప్రార్థన మందిరంలో పాస్టర్ కృపాకర్ ఆధ్వర్యంలో విబిఎస్ సంబరాలు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలో చింతిర్యాల క్రాస్ రోడ్ లోని బేతేస్తా ప్రార్థనా మందిరములో పాస్టర్ కృపాకర్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి విరామ బైబిల్ స్కూల్ (విబిఎస్) తరగతులు నిర్వహించబడ్డాయి. ప్రతి రోజు సుమారు రెండు వందలకు పైగా చిన్నారులతో పలు సంస్కృతికా కార్యక్రమాలు, ధైవిక జ్ఞానం పెంపోందించే బోధనలు, మానసిక ఉత్తేజాన్ని పెంపోందించే స్కిట్లుతో చిన్నారులు అలరించారు. ఈ నాలుగు రోజులు చిన్నారులతో బెతేస్తా ప్రార్థన మందిరంలో సంబరాలు ఘనంగా జరిగాయి. జరిగిన నాలుగు రోజులు సుమారుగా 200 పైన చిన్నారులకు, స్నాక్స్, జ్యూసులు, భోజనా సదుపాయాలు అందించి చిన్నారులకు ఎటువంటి లోటు లేకుండా దగ్గరుండి అన్ని సదుపాయాలు పాస్టర్ కృపాకర్ అండ్ టీం దగ్గరుండి చూసుకున్నారు, చివరి రోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులకు సర్టిఫికెట్స్, గిఫ్ట్ అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి టీచర్స్ గా మెర్సీ, రంజిత, శిల్ప, హెలెన్, రత్నశ్రీ, దీపా ఫ్లారెన్స్ కు పాస్టర్ కృపాకర్ కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో సంతపురి సతీష్, గొల్లపల్లి నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి యూ డిఐఎస్ఇం పోర్టల్ నందు నమోదు అవ్వాల్సిందే

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి యూ డిఐఎస్ఇం పోర్టల్ నందు కచ్చితంగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడి పోసి కార్యాలయం సమావేశం మందిరం నందు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం లో బాలికల కంటే బాలురు వెనుకబడి ఉండటానికి గల కారణాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ లో కూడా డిజిటల్ ఎడ్యుకేషన్ మరియు ఫేషియల్ అటెండెన్స్ ప్రవేశ పెట్టేలా చూడాలన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో అతిపెద్ద మైదానాలు ఉన్నప్పటికీ ఇంకుడు గుంతల నిర్మాణం జరగడం లేదని, వెంటనే అన్ని కళాశాలల్లో ఎకరాకి ఐదు ఇంకుడు గుంతలు లు నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ కళాశాలలో పరీక్షకు హాజరైన సంఖ్యకు, యూ డిఐఎస్ఇం నందు నమోదు కు చాలా తేడాలు ఉన్నాయని, అట్టి కళాశాల ప్రిన్సిపాల్ లను పిలిపించి జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అందరూ ఇక్కడే విద్యార్థులందరినీ యుడైస్ ప్లస్ పోర్టల్ లో నమోదు చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి, కోఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి



### సీనియర్ బాస్కెట్ బాల్ కోచ్ జాన్సన్ డేవిడ్(బాబు)

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )–** సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ప్రభావిత ప్రాంత పిల్లలు, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు సిఈఆర్ క్లబ్ ప్రాంగణంలో బాస్కెట్ బాల్ కోర్టులో ఉచిత బాస్కెట్ బాల్ విభాగంలో ఈనెల 20 వరకు జరిగే ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించుచున్నారు. దీనిలో భాగంగా ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ బాస్కెట్ బాల్ కోచ్ లు జాన్సన్ డేవిడ్(బాబు) జబ్బర్ లు తెలిపారు.ఈ సందర్భంగా కోచ్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపుకు తనను, జబ్బర్ ను కోచ్ లు గా బా ద్ య త్ ల ు ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ద్వారా



బాల బాలికలు ఎంతో విలువైన ఈ వేసవి సెలవులను వృధా చేయకుండా, మానసిక ఉల్లాసానికి, ఉపయోగపడే ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వేసవి శిక్షణా శిబిరం అనుభవజ్ఞులైన కోచ్ ల ద్వారా ప్రతి రోజు ఉదయం 6.00 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 5.30 గంటల 7.00 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీరం ధృఢంగా తయారవుతుందన్నారు. బాస్కెట్ బాల్ సమ్మర్ క్యాంప్‌కు ప్రస్తుతం 80మంది బాలబాలికలు హాజరవుతున్నారని, ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దివ్యాంగుల సేవకుడిగ మారిన పేద ఆటో వికలాంగ సోదరుడు ముజాహిద్



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** వికలాంగుడై ఉండి ఆటో కార్మికుడిగా తన కుటుంబాన్ని పోషిస్తూ మరో ప్రక్క వికలాంగ సోదరి సోదరీమణులకు తనకు చేతనైన సహాయం చేస్తూ శభాష్ ముజాహిద్ అని పలువురి మన్నలను పొందుతున్నాడు. ఉచితంగా తన ఆటో ద్వారా వృద్ధులను గర్భిణీ స్త్రీలను ఎక్కించుకొని గమ్యానికి చేర్చుతూ తన జీవిత సంతృప్తిని పొందుతున్నాడు. ఎండాకాలంలో తన ఆటో ద్వారా సంపాదించిన దానితో చలివేంద్రాలను సైతం ఏర్పాటు చేశాడు. గుంతల మయంగా ఆటో సైతం వెళ్లలేని పరిస్థితిలో రహదారులలో రెండు మూడు చోట్ల తన ఆటో ద్వారా మట్టిని తీసుకొచ్చి గుంతలను సరి చేశాడు. అంతేకాకుండా దివ్యాంగులనందరిని సమావేశపరిచి ఒక కార్యక్రమాన్ని నిర్వహించి దివ్యాంగులకు కావలసిన పనులు చేసి పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు వారికి తెలిపాడు. సమావేశంలో పాల్గొన్న దివ్యంగులందరికీ భోజన సదుపాయాలు సైతం ఏర్పరిచాడు. సాజన్ ఇల్లందు మండల టౌన్ దివ్యాంగుల సంఘం తరఫున వికలాంగుడు ఆటో ముజాహిద్ గురువారం వికలాంగుల గుర్తింపు కార్డులు కొంతమందికి రాకపోవడంతో ఆన్లైన్లో వారి వివరాలు సేకరించి పోలారంలో రామి అనే దివ్యంగురాలికి,పోచా రానికి చెందిన సరిత,అశోక్ లకు జిల్లాకలెక్టర్,డాక్టర్ల సంతకాలతో కూడిన ఐడి కార్డులను ఇప్పించాడు. ఈ కార్యక్రమంలో ముజాహిత్ తో పాటు ఉపాధ్యక్షుడు వెంకన్న, ప్రధాన కార్యదర్శి నరసయ్య, రాజు, కుంజ హేమావతి, రాజేష్ లోతు, బిఆర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.ఈ విధంగా పేద వికలాంగుడైన ఆటో కార్మికుడు ముజాహిద్ దివ్యాంగుల సంక్షేమం కోసం పాటుపడుతున్న అతనికి ప్రభుత్వం తరఫున ఏదైనా ఆర్థిక వెసులుబాటును కల్పించాలని ఆశిద్దాం.

## ఇందిరానగర్ లో రూ. 30లక్షలతో అభివృద్ధి పనులు

### మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ మండల రాము

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలం ఇందిరా నగర్ పంచాయతీలో సిఆర్ఆర్ ఫండ్ కింద ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అభివృద్ధి పనులకు గాను మంజూరు చేసిన రూ 30 లక్షలతో సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభించినట్టు ఇల్లందు మండల ప్రజా పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ మండల రాము తెలిపారు. ఇందిరానగర్ పంచాయతీలో జరుగుతున్న సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యత లోపాలు జరక్కుండా చూడాలని తగు సూచనలను గుత్తధికారులకు మండల రాము తెలిపారు. ఇందిరానగర్ లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన శాసనసభ్యులు కోరం కనకయ్యకు ఈ సందర్భంగా మండల రాము కృతజ్ఞతలను తెలిపారు. ఈ



కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాయం లలిత, ఉప సర్పంచ్, ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ పూణేం సురేందర్, డి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా మైనార్టీ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**నిర్వహించిన మున్సిపల్ పాలకమండలి,బ్యాంక్ అధికారులు.**



**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు మున్సిపల్ పాలకమండలి ఆధ్వర్యంలో వివిధ బ్యాంక్ అధికారులు మైనార్టీ కార్పొరేషన్ లబ్ధిదారులకు విజయవంతంగా గురువారం ఇంటర్వ్యూలను పూర్తి చేశారు. ఇంటర్వ్యూకు 318 మంది దరఖాస్తు చేసుకోగా 243 హాజరుకాగా 75 మంది గైర్హా హాజరు అయ్యారని ఇల్లందు మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకుషావలి తెలిపారు.ఈ ఇంటర్వ్యూలలో యూబీఐ డీసీసీబీ టీజీబీ ఇల్లందు టీజీబీ జగదాంబ సెంటర్, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.హాజరైన 243 మంది అభ్యర్థులలో 74 మందిని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. యుబిఐ బ్యాంకు ద్వారా రూ 50వేల నుండి లక్ష వరకు ఏడుగురిని, ఒక లక్ష నుండి రెండు లక్షల వరకు ముగ్గురిని, రెండు లక్షల నుండి నాలుగు లక్షల వరకు ఆరుగురిని మొత్తం 16 మందిని ఎంపిక చేశారు. డిసిసిబి ఇల్లందు ద్వారా 50వేల నుండి లక్ష వరకు నలుగురిని, లక్షనుండి రెండు లక్షల వరకు ముగ్గురిని, 2 లక్షల నుండి నాలుగు లక్షల వరకు ఐదుగురిని మొత్తం 12 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఇల్లందు ద్వారా 50 వేల నుండి లక్ష వరకు ముగ్గురిని, లక్ష నుండి రెండు లక్షల వరకు మరో ముగ్గురిని, రెండు లక్షల నుండి నాలుగు లక్షల వరకు ఐదుగురిని, మొత్తం 11 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జగదాంబ సెంటర్ (కరెంట్ ఆఫీస్) ద్వారా 50 వేల నుండి లక్ష వరకు నలుగురిని, లక్ష నుండి రెండు లక్షల వరకు ముగ్గురిని, రెండు లక్షల నుండి నాలుగు లక్షల వరకు 8 మందిని ఎంపిక చేశారు. ఎస్బిఐ ఇల్లందు నుండి 50వేల నుండి లక్ష వరకు 8 మందిని, లక్ష నుండి రెండు లక్షల వరకు ముగ్గురిని రెండు లక్షల నుండి నాలుగు లక్షల వరకు 9 మందిని మొత్తం 20 మందిని ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు. ఇంటర్వ్యూకు హాజరైన 243 మంది మైనార్టీ అభ్యర్థులలో 74 మందిని ఎంపిక చేసినట్లు మున్సిపల్ పాలకమండలి కమిషనర్ శ్రీకాంత్ మేనేజర్ అంకుషావలి, బ్యాంక్ అధికారులు పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థుల పేర్లను త్వరలో ప్రకటించనున్నట్లు వారు తెలిపారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి






ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్ర భాను

**గుండాల,సూర్య (మేజర్ న్యూస్)–** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల పై దృష్టి సారించాలని క్రీడలు శారీరకంగాను మానసికంగాను ఉల్లాసాన్నిస్తాయని ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్ర భాను సూచించారు. గురువారం గుండాల, ఆళ్లపల్లి, కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని యువతకు గుండాల గురుకుల కళాశాల ఆవరణలో వాలీబాల్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగిందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల పై దృష్టి సారించాలని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్లో మొత్తం 30 జట్లు పాల్గొన్నాయి అని తెలిపారు. ఈ సందర్భంగా గుండాల సీఐ రవీందర్ మాట్లాడుతూ యువత సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఆరోగ్యంగా ఉంటారని చెడు అలవాట్లుకు కూడా దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎస్ఐ సైదా రవూఫ్, కొమరారం ఎస్సై పటాన్ నాగుల్ మీరా ఖాన్, ప్రముఖ వ్యాపారస్తులు మానాల వెంకటేశ్వర్లు, తిరుక్కోట్లూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసం పాపారావు, అబ్దుల్ నబీ, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూసుకుంట రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** మండల పరిధిలోని మారుమూల కొండరెడ్ల గ్రామం అయినటువంటి పూసుకుంట,కట్కూరు, గ్రామాల మధ్య నిర్మాణం జరుగుతున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నాణ్యత లోపం లేకుండా ఎటువంటి అవకతవకలు పాల్పడకుండా రహదారి పనులకు సహకరించాలని ఆయన అధికారులకు సూచించారు.

## డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) :** మండలపరిధిలోని మల్లెలమడుగు గ్రామ పంచాయతీలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎస్సీ కాలనీ పోయే మెయిన్ రోడ్డు దగ్గర డ్రైనేజీ పూడిపోవటం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి దండి రాములు పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి అక్కడి వర్షపునీరు పంట కాలువ నీళ్లు సీసీ రోడ్డు నుంచి పోవటం వలన అక్కడ సిసి రోడ్డు కొట్టకపోయి బండ్లు, ఆటోలు గానీ చీకటి పడితే అక్కడి ప్రజలు నడవాలంటే ఎక్కడ పడిపోతామని భయంతో బిక్కుబిక్కుమంటూ ఆ దారిలో పోవాల్సి వస్తుందన్నారు. గతంలో ఎంపీపీ ఆధ్వర్యంలో అక్కడ డ్రైనేజీ కడతామని శంకుస్థాపన చేయడం జరిగినది. కానీ ఇంతవరకు ఆ డ్రైనేజీకి నిధులు కేటాయించకపోవడంతో ఆ డ్రైనేజీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని తక్షణమే మాజీ ఎంపీపీ, ఎమ్మెల్యే స్పందించి అక్కడి డ్రైనేజీకి నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేని కలిసిన నూతన ఎస్సై




**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) –** మణుగూరుప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశ్వాపురం పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై మధు ప్రసాద్, స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)ను తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదంను అందించారు. వీరి వెంట పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ సుకృత అమ్మవారిని దర్శించుకొని పూజలో పాల్గొన్నారు.

### పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ఈ రోజు గురువారంను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, శనిగారపు శ్రీనివాసరావు, శ్రీ దుగ్గిరాల సుధాకర్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో కారుణ్య నియామకాల ముఖాముఖీ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)** ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు గురువారం జి.యం కార్యాలయం లో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు.ఈ సందర్భముగా సి.హెచ్.పి.ఇంజనీర్ క్రిస్టఫర్ మాట్లాడుతూ ఇల్లందు ఏరియా వర్క్ షాప్ నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసురాలికి వారి కుటుంబ సభ్యుల మరియు సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనది, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా వర్క్ షాప్ డి.జి.యం.నాగరాజు నాయక్, ఏరియా డి.జి.యం. (పర్సనల్) జి.వి.మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, క్లార్క్ శ్రీనివాస్, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగిలేటికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ముచ్చటుళ్లూరి



**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ ఐ అండ్ పి ఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బుధవారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కలిసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఇరువురు మంత్రి పొంగిలేటి ఆశీస్సులు తీసుకున్నారు.

### ఈ నెల 10 న ఆలయంలో "శనిత్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి తైలాభిషేకం"



"శనిత్రయోదశి" సందర్భంగా తేది: 10.05.2025 శనివారం రోజున "శనీశ్వరుడిని తైలాభిషేకం" ఉదయం 9.00గం॥ల నుండి నిర్వహించబడును. జన్మ నక్షత్ర, క్షత్ర, నామ దోషములు ఉన్నవారు శనీశ్వరునికి తైలాభిషేకం చేయడం ద్వారా దోషములు తొలగిపోయి ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను కలుగచేయును. కావున భక్తులు ఈ పూజలో పాల్గొనగలరు.

# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు.....

**-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు,-వైద్యంపై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు**

**-11 వేల 600 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం**

**-90 ట్రామా సెంటర్లు 450 కోట్ల రూపాయలతో ఏర్పాటు**

**-రఘునాథపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల, పొంగులేటి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం డిప్యూటీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని, దీంతో మెడికల్ కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి, నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని డిప్యూటీ సీఎం తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళా శాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు సంవత్సరానికి సరాసరి వైద్యంపై 5 వేల 959 కోట్లు ఖర్చు చేస్తే, 2024- 25 ఒక్క సంవత్సరం లోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల రూపాయల నుంచి తమ ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని, దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ధి కలిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం వైద్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పించిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ క్రింద 22 వేల కోట్ల రూపాయలు అందించామని, రైతు భరోసా క్రింద ఎకరానికి అందించే సహాయం 12 వేలకు పెంచామని, 12 వేల 500 కోట్లతో వ్యవసాయదారుల 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు.సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని, 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని, 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు.గిరిజన కుటుం బాలకు 12 వేల 500 కోట్లతో ఇందిరా గిరిజన వికాసం పథకం క్రింద ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, దుబారా ఖర్చులు చేయకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని, ఉద్యోగస్తుల అవసరాల ను కూడా ప్రభుత్వం భవిష్యత్తులో తీరుస్తు ందని డీప్యూటి సీఎం తెలిపారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని, ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో కూడా 6 పి.హెచ్.సి. లను మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వైద్యపరంగా ప్రజలు హైదరాబాద్ పై ఆధార పడకుండా ఇక్కడనే సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన 4 వేల 100 కోట్ల నిధుల నుంచి రీజనల్ క్యాన్సర్ సెంటర్ 37 కోట్లతో వరంగల్ కు, ఆర్గన్ రిట్రివల్ సెంటర్ ఖమ్మం జిల్లాలకు మంజూరు చేయబోతున్నామని అన్నారు.ఎన్.సి.డి. రోగుల సంఖ్య రోజు, రోజుకు పెరుగుతోందని, దీనిని అరికట్టేందుకు ప్రతి జిల్లాకు మొబైల్ క్యాన్సర్ స్క్రినింగ్ యూనిట్ అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం ప్రాంతంలో వ్యాస్కులర్ యాక్సిస్ సెంటర్ ఏర్పాటు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైం ను 18 నుంచి 14 నిమిషాలకు తగ్గించేందుకు నూతనంగా 213 అంబులెన్స్ ప్రారంభించామని, దీనిని 11 నిమిషాల తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా ఆదివాసి మండలాల్లో 2 అంబులెన్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖమ్మంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మిడ్ వైఫరీ



కోర్సులు అందించేందుకు కృషి చేస్తామని, వీటి ద్వారా సి సెక్షన్ డెలివరి తగ్గుతాయని అన్నారు. పేదల వైద్యం, విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. జీవితంలో సడన్ గా వచ్చే వైద్య ఖర్చుల నుంచి సామాన్యులకు విముక్తి కలిగించేందుకు వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామని, అవసరమైన మేర మానవ వనరులు, పరికరాలు అందుబాటులో ఉంచామని అన్నారు.రాష్ట్రంలో జాతీయ, స్టేట్ రహదారులపై సుమారు 90 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని, బ్లాక్ స్పాట్ లో వద్ద ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య శాఖలో సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేశామని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాసన సభ వంటి అనేక కారణాల వల్ల వైద్య కళాశాల శంకుస్థాపన ఆలస్యమైందని, నేడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషకరమని అన్నారు. మానవ వనరుల అభివృద్ధి రంగాలైన విద్యా, వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన యువతను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఎన్ని కోట్లు ఖర్చు జరిగిన మానవ వనరుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నాయని, ఖమ్మం జిల్లాలో కూడా నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రి మరింత విస్తరించాలని, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని అన్నారు. అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన వైద్య కళాశాల వస్తుందని, సంవత్సర కాలంలో దీని నిర్మాణ పనులు పూర్తిచేసి తరగతులు ఇక్కడినుంచి ప్రారంభిస్తామని తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నగరానికి మణిహారంగా ఉండే రింగ్ రోడ్డు పక్కన వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని, చిన్న, చిన్న ఇబ్బందులు ఉన్నా స్థల సేకరణ చేసి వైద్య కళాశాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ వైద్యం, విద్య రంగంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెట్టిన 1000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లిస్తూ వైద్య శాఖలో నూతన ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పేద రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సేకరించిన భూములకు ప్రత్యామ్నాయంగా మరో చోట భూ కేటాయింపులు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణి%శీ%దర్ రెడ్డి, ఖమ్మం నగర మేయర్ నీరజ, డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతొ రైతులలకు తీవ్ర నష్టం

**-కల్లాల్లో మిర్చి,వడ్లు తడిసిపోకుండా పరదాలు కప్పుతున్న రైతులు,-వరద నీటితో ప్రధాన రోడ్లు జలమయం**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలో గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి,వడ్లు వర్షానికి తడవకుండా రక్షణగా పరదాలు కప్పుతున్నారు. ఒకవైపు పంట దిగుబడి తగ్గిన రైతన్నలకు అకాల చెడగొట్టు వర్షాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కల్లాల్లో ఆరబెట్టిన వడ్లను రవాణా చేసేందుకు సమయం పడుతుండటంతో చెడగొట్టు వానలకు తడవకుండా కాపాడుకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. గురువారం మండల కేంద్రంలో కురిసిన వర్షానికి ప్రధాన రహదారి జలమయమయింది. రహదారికి ఇరువైపుల సైడ్ డ్రైనేజీలు నిర్మించినా వర్షపు నీరు డ్రైనేజీల్లోకి పోయే అవకాశం లేకపోవడంతో ప్రధాన రహదారి రోడ్డు కుంటలను తలపిస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న వర్షాకాలంలో అత్యంత దారుణమైన పరిస్థితులు నెలకొంటా యని పలువురు



అభిప్రాయపడుతున్నారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వర్షపు నీరు డ్రైనేజీల్లోకి పోయే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# యాదవులు అభివృద్ధి సాధించాలి

**-తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు- చలకాని వెంకట్ యాదవ్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

యాదవులు విద్య ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించాలన్నది తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక ప్రధాన లక్ష్యమని తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. వి ఎం బంజర్ లక్ష్య టాలెంట్ స్కూల్ లో బుధవారం రాత్రి విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు చెక్కిలాల మోహన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విద్యావంతుల అవగాహన తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చలకాని వెంకట్ మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని అన్ని రంగాలలో యాదవులు ముందు ఉండాలన్నారు. నిరుపేద యాదవ విద్యార్థుల చదువు కోసం కూడా సంఘం ఆధ్వర్యంలో ఆర్థికంగా సహాయం చేయాలన్నారు. ఓట్లు మావి సీట్లు మీవానే నినాదంతో మన జనాభా ప్రకారం మనకు వాటా వచ్చేలా డిమాండ్ చేయాలన్నారు. చెక్కిలాల మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అప్పుడే అన్ని రంగాల్లో ముందుటారన్నారు. విద్యావంతల



వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సీతారాములు యాదవ్ మాట్లాడుతూ యాదవ్ జాతి మొత్తం కూడా ఐక్యంగా ఉండాలని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని, యాదవుల కోసం తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ , పసల శ్రీనివాసరావు కట్టబోయిన మోహన్ రావు, కర్రికుటుంబరావు, గుమ్మా రోశయ్య యాదవ్ మహిళా అధ్యక్షురాలు ఇందుమతి యాదవ్ ,గోస్ వీరభద్రరావు కొప్పుల రంగారావు ,కర్రీ వెంకటేశ్వర్లు కొప్పుల గోవిందరావు ,గాయం తిరుపతిరావు ,టేకులపల్లి గోపి,వర్ధనబోయిన నాగేశ్వరరావు, లక్ష్య టాలెంట్ స్కూల్ అధినేత పాలగాని ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ బెంజిమెన్ జ్ఞాపకార్థం ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ నందుగల ఆదరణ సేవ ఫౌండేషన్ లో రిటైర్డ్ టీచర్ లేటు బెంజిమెన్ జ్ఞాపకార్థం వృద్ధులకి మతిస్థిమితం లేని వారికీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి బెంజిమెన్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వైరా లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులుగా రంగా సత్యనారాయణ



**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ఉపాధ్యక్షులుగా ఐదో వార్డుకు చెందిన ప్రముఖ దాల్మిల్ యజమాని 2025.26 సంవత్సరానికి గాను రంగా సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ క్లబ్బు డైరెక్టర్స్ ఉంద్రు శ్యాంబాబు లగడపాటి ప్రభాకర్ రావు వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు మాదినేని సునీత గజ్జల కృష్ణమూర్తి డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి పెనుగొండ ఉపేందర్ రావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు వైరా లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రంగా సత్యనారాయణ ను మాదినేని దుర్గాప్రసాద్ మాదినేని సత్యనారా యణ కోసూరు శ్యామ్ పుప్పాల అనంతరామయ్య పులికృష్ణార్జునరావు ఏపూరి రాజారావు ఏడు నూతల బుచ్చి రామారావు రాయపూడి వెంకటేష్ దోసపాటి రవి కట్ల సురేష్ కొల్ల రాంబాబు షేక్ లాల్ అహ్మద్ అభినందించారు అనంతరం క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వ రరావు సెక్రెటరీ అబ్బూరి రమేష్ నల్లమోతు లక్ష్మీనారాయణ తదితరులు రంగా సత్యనారాయణ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్షల ఫీజు గడువు మే 31

**-మధిర స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శీలం ఇందిర**

**మధిర, సూర్యా మేజర్ న్యూస్ :**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2,4,6 సెమిస్టర్ల పరీక్ష ఫీజు గడువు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా మే 31వ తేదీ వరకు ఉందని మధిర స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్. శీలం ఇందిర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ఫీజును మీ సమీపంలోని మీసేవ లేదా టీఎస్ ఆన్లైన్లో చెల్లించవచ్చునని తెలిపారు. 2,4,6 సెమిస్టర్ పరీక్షలు 20 జూన్ 2025 నుండి 10 జూలై 2025 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ స్టడీ సెంటర్ మధిర 9666366833, 7382929694 సెల్ నెంబర్లను ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

## అకాల వర్షాలకు పిడుగులు పడే అవకాశం ఉంది

**- తాశీల్దార్ మన్నె. ఉష శారద**

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**



వాతావరణంలో మార్పులు చోటు చేసుకొని, భారీ ధ్వనులతో ఉరు ములు,మెరుపులతో కూడిన ఆక స్మిక వర్షం కురుస్తోంది. ఎర్రుపా లెం మండలంలో పిడుగులు పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది అని, ఎర్రుపాలెం తాశీల్దార్ మన్నె. ఉషా శారద గురువారం తెలిపారు .ప్రజలు,రైతులు,కూలీలు, వ్యవసాయ పనులు నిమిత్తము,పశువులను మేపే నిమిత్తం, వర్షం పడుతుండగా పొలాల్లో కానీ,చెట్లకింద కానీ,బయట కానీ, నిల్చోవద్దని, వాతావరణం నెమ్మదించే వరకు, సెల్ ఫోన్,టివి వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకం విషయంలో జాగ్రత్తగా ఉండాలని కోరారు. ప్రయాణాలను వాయిదా వేయాలని, అత్యవసరమైతే తప్పా ఇంటి నుండి బయటకు రావొద్దని అని తెలిపారు.

## విద్యుదాఘాతంతో దుక్కిటేద్దు మృతి

**గుండాల, , సూర్య (మేజర్ న్యూస్)-**



విద్యుదాఘాతంతో దుక్కిటేద్దు మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రంలో జరిగింది. గుండాల మండల కేంద్రానికి చెందిన గడ్డం శ్రీను కు చెందిన దుక్కిటేద్దు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందింది. రూ 50వేలు విలువ చేసే ఎద్దు మృతి చెందడం తో వ్యవసాయ పనులు దగ్గర పడటం తో గడ్డం శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పశు వైద్య అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు.

## జాలరీకి చిక్కిన ఆరుదైన చేప...!

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని పైనంపల్లి ఏటి లో జాలరికి అరుదైన చేప చిక్కింది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఉపేందర్ అనే జాలరి రోజు మాదిరిగానే స్థానిక ఏటి లో చేపల కోసం వలను విసరగా... అందులో అరుదైన చేప చిక్కింది. దెయ్యంబేరు అనే సముద్రం చేప చిక్కినట్లు మత్స్యకారుడు తెలిపారు. అరుదైన చేప ను స్థానికులు పెద్ద సంఖ్యలో తిలకించారు.

## నూతన వధువరులను ఆశ్వీరదించిన

**-తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీనివాసరెడ్డి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలం లోని పలు గ్రామాలలో గురువారం పర్యటించారు. ఆచార్లగూడెం, బోదుల బండ గ్రామాలకు చెందిన నూతన వధువరులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు,కడియాల నరేష్ పాల్గొన్నారు.

## ముత్తయ్యకు ఎమ్మెల్యే కునంనేని పరామర్శ

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు చుండూరు ముత్తయ్య ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గురువారం నివాసం వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ఆయన మేనల్లుడు , సిపిఐ పాలేరు నియోజకవర్గ నాయకుడు లింగ వెంకట నారాయణను అడిగి తెలుసుకున్నారు. అలాగే టిసివి రెడ్డి ఫంక్షన్ హాల్ మండల సమితి సభ్యుడు గూడా బాబు రెడ్డి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలి.....

-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు,-ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలి

-వైద్య శాఖపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సి.ఎం., వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

















ఖమ్మం (సూర్య బ్యూరో):ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ పని తీరుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య శాఖ పని తీరును జిల్లా కలెక్టర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు, వైద్య కళాశాలలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చేయాల్సిన ఏర్పాట్ల ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో తయారు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జనాభా ఆధారంగా అవసరమైన నూతన పి.హెచ్.సి, సబ్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, ఆసుపత్రి భవనాలు, కూలిపోయే స్థితిలో ఉన్న పి.హెచ్.సి, సబ్ సెంటర్ల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులకు అవసరమైన సిబ్బంది మంజూరు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. షెడ్యూల్ ట్రైబ్ ఏరియాలో 2 అంబులెన్స్ సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు.సబ్ సెంటర్ నుంచి పి.హెచ్.సి. కు ఎంత సమయంలో చేరుకుంటున్నామో పరిశీలించి నివేదిక అందిస్తే, దాని ప్రకారం అంబులెన్స్ లను మంజూరు చేస్తామని అన్నారు. మొబైల్ ఎన్.సి .డి. సెంటర్ లను మంజూరు చేస్తామని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం వైద్య కళాశాలలో ఉన్న 100 సీట్లను 150 వరకు పెంచుకునేందుకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని 600 పడకలకు విస్తరణ దిశగా చర్యలు తీసుకోవాలని, జన రల్ ఆసుపత్రి వద్ద అందుబాటులో ఉన్న స్థలం, ఆసుపత్రి ఓ.పి., ఐ.పి. వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రు లకు బ్రాండింగ్ కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, రిసెప్షన్, ఆర్వో ప్లాంట్ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జనరల్ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు తప్పనిసరిగా ఉండాలని, ఉమ్మడి జిల్లాల ఆసుపత్రులకు తప్పనిసరిగా ఎం.ఆర్.ఐ. ఉండాలని అన్నారు. ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. వాస్కులర్ సెంటర్ కు కావలసిన అదనపు సౌకర్యాలు మంజూరు జరుగుతుందని అన్నారు. డయాలసిస్ సౌకర్యాన్ని మరింత విస్తరించాలని అన్నారు. వైద్య కళాశాలలో బాయ్స్ హాస్టల్, అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్, స్టాఫ్ క్వార్టర్ నిర్మాణానికి ప్రతిపా దనలు పంపాలని అన్నారు. వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో మంత్రి చర్చించి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. గర్ల్స్ హాస్టల్ కు అవసరమైతే అదనపు భవనం తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన టీచింగ్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకుం టామని అన్నారు. జిల్లాకు వచ్చే వైద్య పరికరాల నిర్వహణ పకడ్బందిగా ఉండాలని అన్నారు. వైద్య కళాశాలకు అత్యవసరంగా కావలసిన బస్సులను వెంటనే మంజూరు చేస్తామని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేసిన సమీక్ష అనుగుణంగా నివేదికలు పంపాలని అన్నారు. వైద్య శాఖ మరింత సమర్థవంతంగా పని చేయాలని, పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద అదనపు ఫ్లోర్ నిర్మాణానికి 12 కోట్లు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి కోటి రూపాయల అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. వైద్య కళాశాల వద్ద బాయ్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్, అంతర్గత రోడ్లు, 2 బస్సులు, రెండు 108 సర్వీసులు, 4 పి.హెచ్.సి. ల వద్ద 102 సర్వీస్ ల అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. 12 సబ్ సెంటర్ భవనాల పున:నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో అత్యవసరంగా ఎం.పి.హెచ్.ఏ. (ఎం)లు, రేడియాలజిస్ట్ , ఫార్మాసిస్టు, గైనకాలజిస్ట్ అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో నూతన బస్తీ దవాఖానా అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గతంతో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ ద్వారా చేసే వైద్య చికిత్సలు 3 రెట్లు పెరిగాయని, పాలేరు, సత్తుపల్లికి మంజూరు చేసిన నర్సింగ్ కళాశాలలో స్టాఫ్ కోసం సవరించిన జిఓ విడుదల చేయాలని కోరారు. పాలేరు నర్సింగ్ కళాశాల భవనం 85 శాతం పూర్తయిందని అన్నారు.నర్సింగ్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు.

ఖమ్మం జిల్లాలో ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, బయోమెట్రిక్ అటెండెన్స్, బెడ్ దగ్గర వైద్యులు సరైన సమయం ఉండేలా చూస్తున్నామని అన్నారు. సీనియర్ సిటిజన్ కోసం ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నామని అన్నారు. బ్రెస్ట్ మిల్క్ సెంటర్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 10న టి.జి.ఆర్.జే.సి. సెట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు.....

-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం (సూర్య బ్యూరో):
మే10న టి.జి.ఆర్.జే.సి. సెట్ నిర్వహించనున్న పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని (27) పరీక్షా కేంద్రాల సమీపంలో సెక్షన్ 163 బి.ఎన్. ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని, 200 మీటర్ల రేడియస్ లో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్ లు మూసి వేయాలని తెలిపారు. మే10న ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 2-30 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని, ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎస్ హెచ్ వోగా భాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్లు



ఖమ్మం (సూర్య బ్యూరో):
ఇటీవల జారీ చేసిన ఇన్స్పెక్టర్ల బదిలీల ఉత్తర్వుల నేపథ్యంలో ఈరోజు ఎస్ హెచ్ వో లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ టి. కరుణకర్, ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గా డి. రమేష్ భాధ్యతలు స్వీకరించారు.భాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారిని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా భాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్లకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు.

## ఆపరేషన్స్ సింధూర్ విజయవంతం

-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-
ప్రహల్గామ్ ఉగ్రవాదికి ప్రతీకారంగా ఆపరేషన్స్ సింధూర్ విజయ వంతం అయినా సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీ లో పార్టీలకు అతీతంగా,కులమతాలకు అతీతంగా, వ్యాపారస్తులు, యువకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ నుండి సూపర్ బజార్ వరకు నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించి సైనికులు, నేవీ సిబ్బందికి సెల్యూట్ చేసారు. అలాగే ప్రహల్గామ్ ఉగ్రవాదికి అమరులైన విహారి యాత్రికులకు నివాళులు అర్పించారు.

# ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలి.....

## – డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు,–ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలి

## –వైద్య శాఖపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సి.ఎం., వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ పని తీరుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య శాఖ పని తీరును జిల్లా కలెక్టర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు, వైద్య కళాశాలలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చేయాల్సిన ఏర్పాట్ల ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో తయారు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జనాభా ఆధారంగా అవసరమైన నూతన పి.హెచ్.సి, సబ్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, ఆసుపత్రి భవనాలు, కూలిపోయే స్థితిలో ఉన్న పి.హెచ్.సి, సబ్ సెంటర్ల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులకు అవసరమైన సిబ్బంది మంజూరు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.



షెడ్యూల్ ట్రైబ్ ఏరియాలో 2 అంబులెన్స్ సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు. సబ్ సెంటర్ నుంచి పి. వాచ్. సి. కు ఎంత సమయంలో చేరుకుంటున్నామో పరిశీలించి నివేదిక అందిస్తే, దాని ప్రకారం అంబులెన్స్ లను మంజూరు చేస్తామని అన్నారు. మొబైల్ ఎన్.సి.డి. సెంటర్ లను మంజూరు చేస్తామని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం వైద్య కళాశాలలో ఉన్న 100 సీట్లను 150 వరకు పెంచుకునేందుకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని 600 పడకలకు విస్తరణ దిశగా చర్యలు తీసుకోవాలని, జనరల్ ఆసుపత్రి వద్ద అందుబాటులో ఉన్న స్థలం, ఆసుపత్రి ఓ.పి., ఐ.పి. వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, రిసెప్షన్, ఆర్వో ప్లాంట్ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జనరల్ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు తప్పనిసరిగా ఉండాలని, ఉమ్మడి జిల్లాల ఆసుపత్రులకు తప్పనిసరిగా ఎం.ఆర్.ఐ. ఉండాలని అన్నారు. ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మంలో ఏర్పాటు



చేస్తామని అన్నారు. వాస్కులర్ సెంటర్ కు కావలసిన అదనపు సౌకర్యాలు మంజూరు జరుగుతుందని అన్నారు. డయాలసిస్ సౌకర్యాన్ని మరింత విస్తరించాలని అన్నారు. వైద్య కళాశాలలో బాయ్స్ హాస్టల్, అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్, స్టాఫ్ క్వార్టర్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో మంత్రి చర్చించి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. గర్ల్స్ హాస్టల్ కు అవసరమైతే అదనపు భవనం తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన టీచింగ్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాకు వచ్చే వైద్య పరికరాల నిర్వహణ పకడ్బందిగా ఉండాలని అన్నారు. వైద్య కళాశాలకు అత్యవసరంగా కావలసిన బస్సులను వెంటనే మంజూరు చేస్తామని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేసిన సమీక్ష అనుగుణంగా నివేదికలు పంపాలని అన్నారు. వైద్య శాఖ మరింత సమర్థవంతంగా పని చేయాలని, పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద అదనపు ఫ్లోర్ నిర్మాణానికి 12 కోట్లు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి కోటి రూపాయల అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. వైద్య కళాశాల వద్ద బాయ్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్, అంతర్గత రోడ్లు, 2 బస్సులు, రెండు 108



సర్వీసులు, 4 పి.హెచ్.సి. ల వద్ద 102 సర్వీస్ ల అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.12 సబ్ సెంటర్ భవనాల పున:నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో అత్యవసరంగా ఎం.పి.హెచ్.ఏ. (ఎం)లు, రేడియాలజిస్ట్ , ఫార్మాసిస్టు, గైనకాలజిస్ట్ అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో నూతన బస్తీ దవాఖానా అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గతంతో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ ద్వారా చేసే వైద్య చికిత్సలు 3 రెట్లు పెరిగాయని, పాలేరు, సత్తుపల్లికి మంజూరు చేసిన నర్సింగ్ కళాశాలలో స్టాఫ్ కోసం సవరించిన జిఓ విడుదల చేయాలని కోరారు. పాలేరు నర్సింగ్ కళాశాల భవనం 85 శాతం పూర్తయిందని అన్నారు.నర్సింగ్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, బయోమెట్రిక్ అటెండెన్స్, బెడ్ దగ్గర వైద్యులు సరైన సమయం ఉండేలా చూస్తున్నామని అన్నారు. సీనియర్ సిటిజన్ కోసం ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నామని అన్నారు. బ్రెస్ట్ మిల్క్ సెంటర్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# క్వారీ అనుమతులు ఒక చోట మెటల్ తవ్వకాలు మరొక చోట

## –అక్రమ మైనింగ్ తొ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన ఘనుడు

## –రాయల్టీ రూ 21కోట్ల 61లక్షల రికవరీకి నోటీసులు జారీ చేసిన మైనింగ్,రెవిన్యూ శాఖ అధికారులు

## –క్వారీ హద్దులు నిర్ణయించేందుకు రెవెన్యూ,మైనింగ్ శాఖ జాయింట్ సర్వే



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**

నిబంధనలకు విరుద్ధంగా,అక్రమంగా మెటల్ క్వారీలో తవ్వకాలు జరిపి ప్రభుత్వ ఆదాయానికి భారీగా క్వారీ యజమానికి మైనింగ్ శాఖ అధికారులు రూ 21 కోట్ల 61లక్షల 73వేల 240 లు పెనాల్టీ విధించారు. గురువారం అక్రమ మైనింగ్ జరిగిన క్వారీలో మైనింగ్ ,రెవెన్యూ శాఖ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి మ్యాప్ ను పరిశీలించారు.అనుమతులు ఒకచోట పొంది తవ్వకాలు మరొకచోట తవ్వకాలు జరిపారన్న ఆరోపణలపై మైనింగ్ శాఖ అధికారులు విచారణ నిర్వహించారు.మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చీమల ఆదినారాయణ మైనింగ్ రాయాల్టీ ఇన్స్పెక్టర్ పరశురాం మైనింగ్ సర్వేయర్ పూర్ణ మండల సర్వే ప్రవీణ్ జూలూరుపాడు గుండెపుడి రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.మైనింగ్ సరిహద్దులను గుర్తించేందుకు ఫారెస్ట్ శాఖకు సంబంధించిన అటవీ భూముల రక్షణకు ఫారెస్ట్ అధికారులు తవ్విన ట్రెంచ్ ఫారెస్ట్ సరిహద్దు రాళ్లను గుర్తించారు.క్వారీ యజమాని అనుమతులకు విరుద్ధంగా మైనింగ్ నిర్వహించినట్లు గుర్తించారు. క్వారీలో అధిక సంఖ్యలో మెటల్ అక్రమ తవ్వకాలు జరిపిన క్వారీ యజమాని భూక్యా రత్నా ప్రభుత్వానికి రాయల్టీ కింద రూ 21 కోట్ల 61 లక్షల 73 వేలు చెల్లించాలని నోటీసులు జారీ చేశారు.క్వారీ యజమాని స్పందించకపోవడంతో రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా ప్రభుత్వానికి రావలసిన రాయల్టీని రికవరీ చేసేందుకు రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా తహసిల్దార్ స్వాతి బిందు క్వారీ నిర్వాహకుడు రత్నాకు గతంలో నోటీసులు అందజేశారు. ఖచ్చితమైన వారిలో కచ్చితంగా



సరిహద్దులను నిర్ణయించేందుకు మైనింగ్ రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వేను నిర్వహించారు.జాయింట్ సర్వే పై తహసిల్దార్ స్వాతి బిందులు వివరణ కోరగా క్వారీ యజమాని రత్నాకు రెవెన్యూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా నోటీసులు జారీ చేశామన్నారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న క్వారీలో హద్దులు నిర్ణయించేందుకు రెవెన్యూ మైనింగ్ శాఖ జాయింట్ సర్వే నిర్వహించామని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన కూనంనేని



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-** బస్వాపురం మాజీ ఎంపీటీసీ మార్గం కొరివీరమ్మ- శ్రీనివాసరావు దంపతుల కుమారుడు వేణు-అఖిల దంపతుల వివాహానికి గురువారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కొండవర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, వ్యకాన జిల్లా అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు కూచివుడి రవి, తాటి నిర్మల, రాసాల మోహన్రావు, దూసరి గోపాలరావు, అబ్బూరి మహేష్, దొబ్బల వెంగళరావు, కొల్లి రవి, మాజీ ఎంపీపీ కన్నెబోయిన విజయమ్మ, బొడ్డు కొండలరావు, ఆవుల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బస్వాపురం గ్రామానికి చెందిన సీపీఐ కార్యకర్తలు మామిడాల యాలాద్రి, చేబోలు రవి కి ఇటీవల యాక్సిడెంట్ అవ్వగా వారిని పరామర్శించి త్వరలో కొలుకోవాలని ఆకాంక్షించారు.

## రెవెన్యూ సదస్సులో 223 దరఖాస్తులు స్వీకరణ



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలుకు రెవెన్యూ సదస్సులను నిర్వహిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో బోనకల్ మండలాన్ని ఎంపిక చేసింది. దీనిలో భాగంగా గత మూడు రోజులుగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తూ రైతుల నుండి భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. గురువారం మండల పరిధిలోని బోనకల్, పెద్దబీరవల్లి గ్రామాల్లో అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. బోనకల్ గ్రామంలో 58, పెద్దబీరవల్లి లో 123 దరఖాస్తులను రైతుల నుండి స్వీకరించారు. ఈ రెండు గ్రామాల్లో మొత్తం 223 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బోనకల్, మధిర తహశీల్దార్ లు అనిశెట్టి పున్నం చందర్, రాచబండి రాంబాబు లు మాట్లాడుతూ భూ భారతి చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులలో తప్పనిసరిగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతుల దరఖాస్తులను పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం భూభారతి చట్టం ద్వారా చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, గిర్ధావర్ మైథిలి, సంబంధిత శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రేట్ విజన్ క్లబ్ నూతన అధ్యక్షులుగా జాల పుల్లారావు



**వైరాసూర్యమేజర్ న్యూస్ః-** వైరా గ్రేట్ విజన్ క్లబ్ 2025.26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షులుగా జాల పుల్లారావును ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ కార్యవర్గాన్ని ప్రకటించారు నూతన అధ్యక్షులుగా జాల పుల్లారావు ఉపాధ్యక్షురాలుగా జాల మహాలక్ష్మి సెక్రటరీగా గంగవరపు కిషన్ రాయి ట్రెజరర్ ఉయ్యూరి రామకృష్ణ జిఎంటి కోఆర్డినేటర్ గా కట్టా శేఖర్ బాబు జిఎస్టి కోఆర్డినేటర్ గా మచ్చ రామారావు జి ఈ టి కోఆర్డినేటర్ గా ఎలమద్ది శ్రీనివాసరావు వీఆర్వోగా కొర్లకుంట నాగేశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు శ్రీకాంత్ తెలిపారు అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ ఉం ద్రు వరలక్ష్మి జడ్పీ(ఈ) చింతోజు నాగేశ్వరరావు క్లబ్ సభ్యులు తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు

# భూ భారతి చట్టం ద్వారానే రైతులకు శాశ్వత పరిష్కారం

## -మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం ద్వారానే రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో రెవిన్యూ సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అనాలోచితంగా, ఆర్భాటంగా తీసుకొచ్చిన ధరణి చట్టంలో విధి విధానాలు సక్రమంగా లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో రాష్ట్రంలోని రైతులందరికీ న్యాయం జరిగే విధంగా వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న రెవెన్యూ చట్టాలను ప్రభుత్వ ఉన్నతాధికారులు క్షుణ్ణంగా అధ్యయనం చేసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తీసుకు వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పాలన జరుగుతుందన్నారు. రైతులందరూ రెవెన్యూ సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ సమన్యాయం జరిగే విధంగా ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర తహసీల్దార్ ఆర్ రాంబాబు, రెవిన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి షరతులు తగవు

## – బోనకల్ మండల బిఆర్ఎస్ కార్మిక సంఘం నేత ‘బంధం’



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా దరఖాస్తుదారులందరికి పథకం వర్తింపజేయాలని బోనకల్ మండల బిఆర్ఎస్ కార్మిక నేత బంధం నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసంతో నిరుద్యోగులకు స్వయం ఉపాధికి తోడ్పాటు అందించేందుకు దరఖాసులు స్వీకరించిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు అందరూ లక్షల్లో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ప్రభుత్వం సిబిల్ స్కోర్, బ్యాంక్ షూరిటీ, బ్యాంక్ డిపాజిట్ పేరుతో నిబంధనలు విధించి యువ వికాసం రుణాలు ఇవ్వకుండా ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లుతుందన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజు యువ వికాసం పథకానికి ఎలాంటి ఆంక్షలు విధించకుండా నిరుద్యోగులను ఉపాధి కల్పించాలని, దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలని బంధం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

# ఎస్సీ వర్గీకరణకు కృషిచేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు కృతజ్ఞతలు

## -మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు. తెలియజేసిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శీలారపు దామోదర రాజనర్సింహ ఖమ్మం నియోజకవర్గ లో మెడికల్ కళాశాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో హెలిప్యాడ్ వద్ద తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ తెలంగాణ మాదిగ బోకియో అందించి స్వాగతం పలికారు.ఖమ్మం నియోజకవర్గం లో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల శంకుస్థాపనకు విచ్చేసిన శంకుస్థాపన చేసిన దామోదర్ రాజనరసింహ తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు మర్యా దపూర్వకంగా కలిసి న మాదిగ అనుబంధ సంఘాల దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డేవిడ్ రాజ్ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయా ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు మాదిగ మైనారిటీ సంఘం నాయకులు ఇంతియాజ్ దండోరా నాయ కులు వెంకయ్య వంశీ గురవయ్య వెంకన్న సురేష్ రవీందర్ పాల్గొన్నారు.

# కోటమైసమ్మ తల్లి దేవాలయ దుకాణాల వేలం...

## -పెరిగిన వేలం ఆదాయం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే 8)కారేపల్లి మండంలో ఉసిరికాయలపల్లి లోని శ్రీ కోట మైసమ్మ ఆలయ దుకాణ సముదాయానికి గురువారం దేవదాయ ్శాఖ అధికారులు వేలం పాట నిర్వహించారు. దుకాణాల సముదాయం, కొబ్బరి చిప్పలు సేకరణ, టెంటు సామాన్ల కు సంబంధించి వేలం వేశారు. ఈ వేలం లో గతం ంటే స్వల్పంగా ఆదాయం పెరిగింది. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఈవో వేణుగోపాలచార్యులు ఆలయ ప్రాంగణంలో వేలంపాటలు నిర్వహించారు.ఏడాది పాటు ఆలయంలో కొబ్బరి చిప్పలు సేకరణకు సంబంధించి గుగులోతు నవీన్ రూ.15,500 లకు దక్కించుకున్నారు. దుకాణాల సముదాయాలకు సంబంధించి గతంలో ఏడాదికి ఒక దుకాణానికి రూ.21800 ఉండగా అది రూ.31800 పెరిగింది. టెంట్ సామాన్లు సరఫరాకు సంబంధించి నిర్వహించిన వేలంలో గుగులోతు దస్రు రూ.3.15 లక్షలకు దక్కించుకున్నారు. గత ఏడాది కంటే రూ.65 వేలు అధికంగా వచ్చింది. దుకాణాల సముదాయానికి నెలకు రూ.3వేల కు పాట దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఈవో ఎం.అనిల్‌కుమార్ మాట్లాడుతూ వేలం పాటలో పాల్గన్న పాటదారులు నిబంధనలకు అనుగుణంగా పైకం సకాలంలో చెల్లించాలన్నారు. లేకపోతే వేలం రద్దు చేసి తిరిగి వేలం పాటలు నిర్వహిస్తామన్నారు. ఆలయ అభివఅద్ధికి సహకరిస్తున్న గ్రామస్తులు, దాతలు లకు కఅతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం శాఖ సిబ్బంది పగడాల మోహనకృష్ణ, సత్యం , మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, మాజీ ఎంపీటీసీలు గడ్డం వెంకటేశ్వర్లు, మూడు జ్యోతి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభను జయప్రదం చేయండి... తాళ్ళపల్లి

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) కొనిజర్ల మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం మోతుకూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన గురువారం సమావేశం ఏర్పాటుచేశారు.సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 11న లాలాపురం గ్రామంలో ఆదివారం నిర్వహించే స్వర్గీయ సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముందుగా సంక్రాంతి మధుసూదన్ రావు చిత్రపటానికి సిపి(ఐ)ఎం సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు.మండల కమిటీ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు.కృష్ణయ్య మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా మధుసూదన్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేస్తూ కొనిజర్ల మండలంలో పార్టీని నిర్మించినటువంటి విధానాన్ని గురించి కార్యకర్తలకు వివరించారు. ఆ రోజుల్లో ఎటువంటి సౌకర్యాలు లేనప్పటికీ ప్రతి గ్రామ%శీ% తను మోటార్ సైకిల్ పై వెళ్లి గ్రామశాఖలు నిర్మించి పార్టీని బలోపేతం చేశారన్నారు. నేడు యువత ఆయన ఉద్యమం స్ఫూర్తిని తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. మన పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అధ్యక్షతన జరిగే సంక్రాంతి మధుసూదన్ రావు



సంస్మరణ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు మందడపు సాయిబాబు, పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ, కాంగ్రెస్ నాయకులు ఎంపీ మల్లు రవి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, వామపక్ష జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాసరావు, చింతపల్లి ప్రసాదు బానోత్ హరిచంద్, షేక్ అబ్జల్,లింగాల చిన్నదానయ్య, బొడ్డుపల్లి వవీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూములకు దారి కరువు

**-దమ్మాయిగూడెం గ్రామంలో పేదల భూములకు దారి కరువు.....**

**- పేద రైతులు వారి సొంత డబ్బులతో వారి సొంత భూముల్లో డొంకదారిని నిర్మించుకుందాం అనుకున్నా అడ్డుకుంటున్న నాయకులు ,-దమ్మాయిగూడెం గ్రామ పరిధిలో ఇప్పటికీ అసైన్మెంట్ భూములను అగ్రకుల నాయకులు అనుభవిస్తున్నారు ,- వారి నుండి ఆ భూమిని సేకరించి పేదలకు పంచాలని గ్రామస్తుల డిమాండ్**

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

పేదల భూముల పై పెద్దల కన్ను పడింది. ఒకప్పుడు కమ్యూనిస్టులు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి భూములపంచిన పరిస్థితి ఉండేది. కమ్యూనిస్టులు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడేవారు వారి లక్ష్యం భూమిని సామాజికీకరించడం మరియు పేద ప్రజలకు పంచడం లక్ష్యంగా ఉండేది కానీ తిరుమలాయపాలెం మండల పరిధిలో దమ్మాయిగూడెం గ్రామంలో దీనికి పూర్తి విరుద్ధంగా జరుగుతుందిదళితులను బీసీలను ఎంతో ఆప్యాయతగా అక్కున చేర్చుకొని వారి జీవనాన్ని మార్చి జీవనోపాదులు కల్పించవలసిన కమ్యూనిస్టు పార్టీ నేతలు కొందరు బూర్జువ పార్టీలతో చేతులు కలిపి ప్రభుత్వం ఇచ్చిన సుమారు 100 ఎకరాల భూమికి దారి లేకుండా చేసిన ఘటన దమ్మాయిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడెం గ్రామం నుండి కేశవపురం పోయే డొంకదారిలో సుమారు మూడు నాలుగు వందల ఎకరాల భూమి సేద్యానికి నోచుకోకుండా బీడు భూములు తలపిస్తున్నాయి భక్త రామదాసు ప్రాజెక్టు నీళ్లు రాకముందు బీడు భూములుగా ఉన్న భూములు ఇప్పుడు పాడిపంటలతో కలకల్లాడుతుంటే దమ్మాయిగూడెం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ నేతలతో విడ్డూరంగా ఉంది 100 ఎకరాలు వ్యవసాయ సాగుకు భూములు నోచుకోకుండా వీడు భూములుగా దర్శనమిస్తున్నాయి దమ్మెగూడ గ్రామంలో ఓ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు దళితుల భూములకు బిసి ఓసి భూములకు దారి లేకుండా కంపవేసి తన రాక్షస ఆనందం పొందుతున్నాడు. రైతులు స్వచ్ఛందంగా వారి భూముల నుండి వారి సొంత ఖర్చులతో రోడ్డు నిర్మాణం చేపడుతున్న కానీ రోడ్డు పనులను ముందుకు పోనీయకుండా అడ్డుకునే పరిస్థితి ఏర్పడి ఆ రోడ్డు నిర్మాణం జరిగితే ఆ రైతులు వారి భూములను సాగు చేసుకుంటే ఆ కమ్యూనిస్టు నాయకుడికి ఆ రైతులు కూలి పని చేయటం మానేస్తారని, అలాగే వారి భూములకు రేట్లు పెరిగితే వారు తన మాట వినరని, మూర?త్వంతో వారి అభివృద్ధిని






అడ్డుకోవాలని చూడటం సరైనది కాదు. గ్రామపంచాయతీ ఎన్నికల ముందు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల మారుమూల ప్రాంతాలకు రైతుల వ్యవసాయ భూములకు వెళ్లే డొంక రహదారుల పనులకు టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వేల రూపాయలు ఖర్చు చేస్తుంటే ఇలాంటి నాయకులు అడ్డుపడుతుంటే పనులు జరగట్లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు అడ్డుపడుతున్న నాయకులకు అధికారులు నోటీసులు ఇచ్చి రహదారి ఏర్పరచాలని స్థానిక రైతులు ప్రజలు కోరుతున్నారు.

## టి.జి.ఆర్.జే.సి. సెట్ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలి....

**-తెలంగాణ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ బి. రమ**

ఖమ్మం (సూర్య బ్యూరో):

మే10న నిర్వహించు టి.జి.ఆర్.జే.సి. సెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్ లను https://tgrjdc.cgg.gov.in వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని తెలంగాణ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ బి. రమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి గ్రూపులలో చేరుటకు మే 10న ప్రవేశ పరీక్ష టిజిఆర్.జే.సి. సెట్ జరుగుతుందని, ఈ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్ లను వెబ్సైట్ నుండి అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకోవాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8008118813 నందు సంప్రదించాలని జిల్లా కో ఆర్డినేటర్ రమ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్లే మాదిగలకు న్యాయం జరిగింది

**-మందకృష్ణ వల్లే అన్యాయం జరుగుతోంది**

**-మందకృష్ణ మాదిగపై పిడమర్తి రవి హాట్ కామెంట్స్**

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....




తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల మాదిగల న్యాయం జరిగిందని, రాబోయే రోజుల్లో కూడా మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే న్యాయం జరుగుతుందని మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడమర్తి రవి అన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై పిడమర్తి రవి హాట్ కామెంట్స్ చేశారు. కూసుమంచి మండల కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ.. 30 సంవత్సరాల మాదిగల నిర్విరామ పోరాట ఫలితంగా మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి వల్ల మాదిగలకు న్యాయం జరుగుతుంటే.. ఆంధ్రప్రదేశ్లో మందకృష్ణ వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రోస్టర్ పాయింట్ 6 శాతం కాకుండా 7 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మందకృష్ణ మాదిగ కృషి చేయాలని సూచించారు. వర్గీకరణ విజయోత్సవ సభకు ప్రతి ఇంటి నుండి ఒకరు వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లో జిల్లాల వర్గీకరణ జీవో వచ్చిన తర్వాత, తెలంగాణలో కూడా జిల్లాల వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని పిడమర్తి రవి ప్రకటన చేశారు. అదేవిధంగా ఆంధ్రలో ఎస్సీ వర్గీకరణలో చంద్రబాబు నాయుడు వల్ల మాదిగల అన్యాయం జరిగిందన్నారు. వర్గీకరణ ఉద్యమం చేసింది మాదిగలైతే లాభం జరిగింది ఆంధ్రలో మాలలకు అని అన్నారు. రోస్టర్ లో మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిచేయాల్సిందిగా చంద్రబాబు నాయుడుని కోరుతున్నామని తెలిపారు. ముందు నుంచి మాదిగలు మీ కూటమిలో భాగస్వామ్యం ఉన్నప్పటికీ మీరు మాదిగలను విస్మరించడం అన్యాయం, ఇప్పటికైనా మీరు దాని సరిచేయాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. 2026లో జరిగే జనాభా లెక్కల్లో ఆంధ్రాలో జిల్లాల వారిగా వర్గీకరణతో పాటు తెలంగాణలో కూడా జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని కోరుతున్నామని తెలిపారు. అదేవిధంగా మే నెలలో పెరేడ్ గ్రౌండ్ లో విజయోత్సవ సభ జరపాలని మేము ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తా ఉన్నామని కోరారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో ఎస్సీ వర్గీకరణ విజవోత్సవ సంబరాలు చేస్తున్నామని, గురువారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి లో స్వీట్లు పంపిణి చేసి, సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కలగడ్డ చంద్రశేఖర్, పాలేరు నియోజకవర్గం అధ్యక్షులు జిల్లా విజయ్ కుమార్ మాదిగ, జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నక్క మహేష్, విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, శ్రీనివాస్, నందిపాటి గురువయ్య, నందిపాటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు పక్కన పెట్టి అందాల పోటీలు పెడతారా...

**-అందాల పోటీలను రద్దు చేయాలి - ఐద్వా ..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే 8)ఆర్థిక పరిస్థితి బాగలేదని ప్రజలకిచ్చిన హామీలు పక్కన పెడుతున్న సీఎం రేవంతర్ రెడ్డి అందాల పోటీలు అవసరంగా కనిపిస్తున్నాయని ఐద్వా కారేపల్లి మండల అధ్యక్షురాలు కొండెబోయిన ఉమావతి విమర్శించారు. శుక్రవారం కారేపల్లి సూరపాక ధనమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమావతి మాట్లాడుతూ పెట్టుబడిదారులు తమ స్వాలాభం కోసం మహిళలను ఆట వస్తువులుగా తమ వాణిజ్య ప్రకటనలో చూపుతున్నారన్నారు. దానికి ప్రభుత్వం మద్దతు ఇచ్చి హైదరాబాద్‌ను వేదిక చేయటం విచారకరమన్నారు. తెలంగాణ మహిళ వీరోచిపోరాటం, త్యాగచరిత్ర కు నిదర్శమన్నారు. అలాంటి రాష్ట్రం ను అందాల పోటీల పేరుతో అసభ్య ప్రదర్శనలకు నిలయంగా చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో జరిగే అందాల ప్రదర్శన పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఐద్వానాయకురాళ్లు లలిత, లక్ష్మి, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ సైన్యానికి సీపీఐ(ఎం) సంఘీభావం...

**-దేశ పద్ధతి కోసం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి - సీపీఐ(ఎం)**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే 8)ఉగ్రవాదుపలపై భారత సైన్యం చేస్తున్నఆపరేషన్ సిందూర్ కు సీపీఐ(ఎం) సంఘీభావం ప్రకటించింది. దీనికి సంబంధించి గురువారం కారేపల్లి లో సీపీఐ(ఎం) సంఘీభావ ర్యాలీని నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఉగ్రవాద నశించాలని, జై జవాన్ అంటూ నినదించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు మాట్లాడుతూ దేశానికి మెజారిటీ, మైనారిటీ ఏ ఉగ్రవాదమైన ప్రమాదమన్నారు. వీటిని ప్రారంభలోనే అణిచివేయాలన్నారు. ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం గురి తప్పకుండా దాడులు చేయటం అభినందనీయమన్నారు. ఉగ్రవాదంను అణచివేస్తునే దానిని ప్రోత్సహించే శక్తులను ఒంటరి చేయటానికి భారత పాలకులు ప్రపంచ దేశాలను ఒప్పించాలన్నారు. ఉగ్రవాదం, మతోన్మాదం అభివఅద్ధికి ప్రతిబంధకాలన్నారు. ఏదేశమైన పాలకులు తమ అధికారం కోసం అన్యైకృతను పోషిస్తాయన్నారు. కులమతాల విద్వేషాలతో పబ్బంగడుపుకోవాలనిచూసే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమసీపీఐ(ఎం) నాయకులు తలారి దేవప్రకాష్, మండల కమిటీ సభ్యులు ముండ్ల ఏకాంబరం, శాఖ కార్యదర్శి అన్నవరపు కఅష్ణ, కరకపల్లి రాయమల్లు, ముక్క సీతారాములు, ఆరెల్లి శ్రీరాములు, తిరపయ్య, రాయుడు, ఎస్‌కె.బందేలి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం దేశానికి పెను ప్రమాదం

**-పెరుగుతున్న ఆర్థిక అంతరాలు**

**-కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం లేదు,-ఈర్లపుడి సభలో కూనంనేని**





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**

ఉగ్రవాదం దేశానికి ప్రమాదమని అది ఏ రూపంలో ఉన్న ఉగ్రవాదాన్ని తుద ముట్టించాల్సిందేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. -ఉగ్రవాదంపై పోరుకు భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడమే కాకుండా కవ్వింపు చర్యలకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత సంబరాల్లో భాగంగా గురువారం రఘునాథపాలెం మండల పరిధిలోని ఈర్లపుడిలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. సభకు ముందు గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు -ఆవిష్కరించారు. మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతు న్నాయని సంపద కొందరి చేతుల్లో పోగుపడుతుందన్నారు. భారతదే శానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గడిచిన రెండు దశాబ్దాలలో సంపన్నుల సంఖ్య గణనీయంగా పెరగగా దారిద్ర్యరేఖకు -దిగువన జీవించే వారి సంఖ్య క్రమేపి పెరుగుతూ వచ్చిందన్నారు. కుటుంబ అవసరాలకు కనీసం ఖర్చు చేయలేని -ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుటుంబాల సంఖ్య పెరగడం ఇబ్బందికరమన్నారు. మతం మాటున కర్మ సిద్ధాంతాన్ని తీసుకు వస్తున్నారని ఇది ప్రమాదకరమని సాంబశివరావు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అదే పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సైతం పరిగణలోకి తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రపంచంలో కమ్యూనిజా నికి ప్రత్యామ్నాయం మరో సిద్ధాంతం లేదని -ఆయన తెలిపారు. వందేళ్ల సుదీర్ఘ పోరాటంలో అనేక విజయా లను సాధించడం జరిగిందని పేదల పక్షాన నిరంతరం నికరంగా పోరాడేది ఎర్ర జెండా మాత్రమేనన్నారు. స్వాతంత్ర్య సమరంలోనూ సాయుధ తెలంగాణ పోరాటంలోనూ భారత కమ్యూనిస్టు పార్టీ విరోచిత పాత్ర పోషించిందని నాటి పోరాట ఘట్టాలను నేటి తరాలకు తెలియజేసేందుకు శత వసంత సభలను నిర్వహిస్తున్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీ లేకుంటే హక్కులు సాధించబడేవి కావని యువజన విద్యార్థి కార్మిక, కర్షక, మహిళా హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఎర్ర -జెండా నిరంతరం పోరాడుతుందన్నారు. సమాజాన్ని మార్చేది, మార్పగలిగేది ఎర్ర జెండా మాత్రమేనని కూనంనేని తెలిపారు. ఎన్నికలు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ క్రమంలో ఒక భాగం మాత్రమేనని ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు ప్రసంగించగా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు -శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వర్లు, అజ్మీర రామ్మూర్తి, పగడాల మల్లేష్, నాయకులు వరద నర్సింహారావు, -బాగం ప్రసాద్, వెంకయ్య, బానోత్ రవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

**- తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబులు, -భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**-బోనకల్ మండలం బోనకల్, పెద్ద బీరవెల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు.**







**ఖమ్మం (సూర్య బ్యూరో):/బోనకల్, మే-8**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం బోనకల్, పెద్ద బీరవెల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డుల్లో లేనివారు హక్కుల రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. సందర్భంగా బోనకల్ గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 58, పెద్ద బీరవెల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 200 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు పాల్గొన్నారు.

# సైన్యం చూపిన ధైర్యం దేశానికి గర్వకారణం

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**
**-ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా సంఘీభావ ర్యాలీ**







**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రస్థావరాలపై దాడి చేసి భారత సైన్యం చూపిన ధైర్యం దేశానికే గర్వకారణం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. టీపీసీ ఆదేశానుసారం గురువారం నగరంలో భారత్ ఆర్మీకి మద్దతుగా సంజీవరెడ్డి భవనం నుండి అమరవీరుల స్థూపం వరకు శాంతియుత సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల అద్యక్షులు, డివిజన్ అద్యక్షులు,కార్పొరేటర్లు, ప్రస్తుత,మాజి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ..పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్ లో దాగిన ఉగ్ర మూకలపై రుద్రతాండవమాడి, సింధూర్ ఆపరేషన్ విజయ వంతంగా ముగించి సుమారు 80 మంది ఉగ్రవాదులను హతమార్చిందని అన్నారు.పాక్ లోని ఉగ్రవాద సంస్థలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు యావత్తు దేశ ప్రజలు గర్వపడేలా చేశాయని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రతి భారతీయ పౌరుడు భారత సైన్యానికి అండగా నిలబడాలని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూర్ పాల్గొన్న ప్రతి సైనికుడికి అభినందనలు తెలియజేశారు.జై హింద్ జై భారత్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, ఏ ఐ సీ సీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా,నల్లమల వేంకటేశ్వర్లు, సాధు రమేష్ రెడ్డి,టి పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, కమర్తపు మురళీ, రావూరి సైదుబాబు, గజ్జల లక్ష్మీ వెంకన్న,కొప్పేర సరిత ఉపేందర్,పల్లెబోయిన భారతీచంద్రం, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు హారికానాయుడు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముదుముంతల గంగరాజు యాదవ్, కమతం రామకృష్ణ,వాసిం, మార్కెట్ ఐ ఎన్ టి యు సి అద్యక్షులు ఫజల్,నగర కాంగ్రెస్ నాయకులు సంపటం నరసింహరావు,మహమూద్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,బొమ్మ ఉదయ్,జెర్రిపోతుల అంజనీ కుమార్,యూసఫ్,చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప ,ఊరుకొండ చంద్రిక, సుగుణ,బిక్కసాని స్వరూప, బలుసు లక్ష్మీ, రమాదేవి భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, బచ్చలకూరి, నాగరాజు,యాసబోయిన శ్రీశైలం,నూకారపు వేంకటేశ్వరరావు, గడ్డికొప్పుల ఆనందరావు, నాగటి చంద్రం, భాస్కర్, ఆదర్శ నాయుడు, బెజ్జం గంగాధర్, క్రాంతి, కిరణ్, ఆర్ కె, ఇబ్రహీం తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోస్టల్ సేవలను విస్తృతపర్చాలి

**- పోస్టల్ అవార్డుల ప్రధాన ఉత్సవంలో పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామి**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** పోస్టల్ సేవలను ప్రజలకు చేరువయ్యేలా విస్తృతపరచాలని పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామి అన్నారు. గురువారం మధిర సబ్ ఆఫీసులో పోస్టల్ మధిర సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ వై. కోటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గత వార్షిక సంవత్సరంలో పోస్టల్ సేవలను అత్యుత్తమంగా అందించిన వారికి పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామి చేతులు మీదగా వివిధ కేటగిరీల్లో బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోస్టల్ సూపరిండెంట్ వీరభద్రస్వామి మాట్లాడుతూ ప్రజలకు చేరువయ్యేలా పోస్టల్ డిపార్ట్మెంట్ పథకాలను విస్తృత పరచాలని పోస్టల్ మరియు గ్రామీణ తపాలా సిబ్బందిని ఆయన కోరారు. నేడు పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎన్నో పథకాలు ఉన్నాయని, చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ల వరకు సేవింగ్స్ పథకాలు ఉన్నాయని వీటిని గురించి వారికి తెలియపరిచి ఈ పథకాల లాభాలను వారికి అందే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఎస్.బి, ఆర్డి, టిడి, ఎస్ఎస్ఎ లాంటి పథకాలతో పాటు ఆర్.పి.ఎల్.ఐ, పి.ఎల్. ఐ లాంటి పథకాలను ప్రజలకు చేరువు చేయాలని ఆయన కోరారు. అంతేకాక పోస్ట్ ఆఫీస్ ద్వారా యాక్సిడెంట్ పాలసీలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించాలని ఆయన కోరారు. పోస్టల్ పేమెంట్ బ్యాంకు ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల్లో విస్తృత సేవలు అందించాలని ఆయన కోరారు. భారతదేశంలో అతి నమ్మకమైన వ్యవస్థ పోస్ట్ ఆఫీస్ మాత్రమేనని ఈ వ్యవస్థ పై ప్రజల్లో పూర్తి నమ్మకం ఉందని పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా సేవలు విస్తృతపరచాలని పోస్టల్ సిబ్బందిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు మరియు గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

# దళితుల ఆశాజ్యోతి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఘనంగా సన్మానించిన దామోదర యువసేన



**ఖమ్మం (సూర్య బ్యూరో):** దళితుల ఆశాజ్యోతి, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కీలకపాత్ర వహించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను దామోదర యువసేన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఖమ్మం నగరంలో ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు విచ్చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నరసింహ ఖమ్మానికి చాలా సంక్షేమ పథకాలు మంజూరు చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, హాస్పిటల్స్ అనేక సౌకర్యాలను ఖమ్మం జిల్లాకు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కఖమ్మం శాసనసభ్యులు మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి వివిధ నాయకులు అధికారులు పాల్గొన్నారు.. ఖమ్మం జిల్లా దామోదర రాజనర్సింహ యువసేన అభిమానులు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో వచ్చి వారిని ఘనంగా సన్మానించారు.దళిత సంఘం నాయకులు ముఖ్యంగా వర్గీకరణ ఫలాలు అనుభవిస్తున్న వారందరూ కూడా దామోదర్ నరసింహ కి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.వ గ్రీకరణ జరగటకు మీరు చేసిన కృషి చాలా గొప్పదని మంత్రిని ప్రశంసించారు. కలెక్టర్ ఆఫీసులో జరిగిన మీటింగ్ లో వివిధ సంఘ నాయకులు పాల్గొని దామోదర రాజనర్సింహ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను పూలమాలతో శాలువాలతో సత్కరించారు... ఖమ్మంజిల్లా కలెక్టర్ బడుగు బలహీన వర్గాలు పేదలైన వారిని వారి దగ్గరికి వెళ్లి వారి సమ స్యలు సావధానంగా విని పరిష్కరించుటకు కృషి చేస్తున్న సందర్భంగా ఇలాంటి ప్రభుత్వ అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలోకెల్ కుమార్ , కంకణాల సైదేశ్ రావు, వేల్పుల మురళి దళిత రత్న అవార్డు గ్రహీత, రత్న రాజుగారు సొసైటీ డైరెక్టర్ ఇసుకల సురేష్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి.. తదితర నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దామోదర రాజనర్సింహ ను ఘనంగా సన్మానించారు.

# ఖమ్మంలో ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్** రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా ఆర్టిఏ నెంబర్ గజ్జెలి వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారథి పువ్వల దుర్గాప్రసాద్ ఖమ్మం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మరియు ఖమ్మం పిసిసి నెంబర్ పుచ్చకాయల వీరభద్రం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య సేవాదళ్ అధ్యక్షులు గౌస్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి కమ్మర్తపు మురళి ఓ బీసీ సెల్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ చోటే బాబా బాణాల లక్ష్మణ్ ఓబీ సెల్ ఉపాధ్యక్షులు మాదారపు హరినాథ్ జిల్లా ఓబీసీలు కార్యదర్శి బొమ్మిడి శ్రీనివాస్ కమతం రామకృష్ణ జెర్రిపోతుల అంజని తదితరులు పాల్గొన్నారు.



# యువత దేశభక్తిని పెంపొందించుకుంటూ సేవాభావంతో ముందుకు సాగాలి

**: రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** నేడు యువత దేశభక్తి పవంపొందించుకుంటూ సేవాబావంతో ముందుకుసాగాలని యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు యువత కు పిలుపునిచ్చారు. ఒక ప్రైవేట్ కార్యక్రమం లో పాల్గొనేందుకు గురువారం ఖమ్మం కు విచ్చిన ఆయనను యువజన సంఘాల సమితి జిల్లా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతనెల 22 న పహాల్గామ్ లో ఇరవై ఆరు మందిపై ఉగ్రవాదుల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. భారత సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి సరైందేనని వారన్నారు. ఇకనైనా పాకిస్థాన్ కవ్వింపు చర్యలు మానుకోవాలని అయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు ను జిల్లా నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో యువజన సంఘాల సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జక్కుల వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు కోడిరెక్క ఉమశంకర్, నాయకులు భూక్యా హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కొత్తగూడెం రీజియన్ నాయకులు




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** హైదరాబాద్ నారాయణగూడ ఐఎన్టీయూసీ ఆఫీస్‌లో ఐఎన్టీయూసీ కోర్ కమిటీ సమావేశం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశం లో కొత్తగూడెం రీజియన్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఎజెండా మే డే రోజు ఇచ్చిన శ్రమశక్తి అవార్డులు పెద్ద మొత్తంగా సింగరేణి నుండి రావడంలో కృషిచేసిన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.ప్రాతినిధ్య సంఘంగా ఏర్పడిన తర్వాత ప్రభుత్వంతో కలిసి చేసిన పనులు, భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలపై చర్చ,యూనియన్ బలోపేతానికి చేయాల్సిన కార్యచరణ పై చర్చ, పెండింగ్లో ఉన్న హామీలపై ప్రభుత్వంతో జరపాల్సిన చర్చ, మెంబర్షిప్ వసూలు కాకపోతున్న ఏరియాల పై చర్చ, అన్ని బ్రాంచ్ కమిటీల పై చర్చ, అలాగే కొత్తగూడెం ఏరియాలో ఉన్న సమస్యల పై అధినాయకత్వంతో కోర్ కమిటీలో సమావేశంలో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజ్, సీనియర్ నాయకులు ఆల్బర్ట్, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబర్రా వు, మణుగూరువైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు,కోర్ కమిటీ నాయకులు అన్ని ఏరియాల నాయకులు పాల్గొన్నారు.

## అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 22 మందికి జరిమానా




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 22 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు గురువారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్. ఐ. జి. విజయలక్ష్మి కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా పన్నెండు గురిని (12) ఆపి బ్రేత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా జరిమానా విధించారు. కొత్తగూడెం మూడ్ అవ్వటానికి పురుషోత్తం కథనం ప్రకారం ముగ్గురు మద్యం త్రాగి వాహనంలో నడుచుండగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం త్రాగినట్లు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి నేరం ఒప్పుకొనగా మేజిస్ట్రేట్ జరిమానా విధించగా, అట్టి జరిమానా చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్ హెచ్ ఓ ఐ. జీవన్ రాజ్, డి. రాఘవయ్య ల పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ఏడుగురు వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేటివ్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా అట్టి జర్మానాలు చెల్లించారు.

## సింగరేణిలో ఆరు నెలలపాటు సమ్మెలను నిషేధించిన యాజమాన్యం

**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)-** ప్రభుత్వ రంగ సంస్థల సమయంలో రానున్న ఆరు నెలల కాలంలో సమ్మెలను నిషేధిస్తూ యాజమాన్యం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఉత్తర్వుల కాపీలను సంస్థలోని అన్ని ఏరియాలలో విడుదల చేశారు. ఈనెల 20వ తేదీ జాతీయ కార్మిక సంఘాల తో పాటు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాలు తమ చేస్తున్నట్లు పిలుపునిచ్చిన విషయం పాఠకులకు విధితమే. ఆరు నెలలపాటు ప్రజాప్రయోజనాల దృష్ట్యా సమ్మెలు నిషేధించడం అవసరమని, సముచితమని, ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేసిన సందర్భంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు యాజమాన్యం ఉత్తరలో పేర్కొంది. తెలంగాణ ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ 1971( చట్టం 20 )లోని సెక్షన్ 3 లోని సబ్ సెక్షన్లు(1)అండ్ (3) అందించబడిన అధికారుల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం, సింగరేణి కంపెనీ




తీసుకుంటున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మిర్చి కల్లానికి నిప్పు పెట్టిన దుండగులు

**పినపాక, సూర్య(మేజర్ న్యూస్ ) :** పినపాక మండలంలో రైతుల పండించిన మిర్చి పంటకు నిప్పు పెట్టడం దుండగులు గతంలో కూడా ఇలాంటి చర్యలకు పల్పడి రైతుకి భారీ నష్టం కలిగించారు. ఇదే తరహాలో





పెద్దతదంగా ఇలాంటి విచార్యులకు పాల్పడుతున్న వ్యక్తులపై పోలీసు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. వివరాలకు వెళితే మండలంలోని బోటిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు మిర్చి కల్లానికి నిప్పు పెట్టిన ఘటన కలకలం రేపింది.గ్రామానికి చెందిన గుండారపు మల్లయ్య అనే రైతు రెండు ఎకరాల మేరకు సాగు చేసిన మిర్చిపంటలో 25 టిక్కిలు సుమారు ఐదు క్వింటాల మిర్చి కల్లం పూర్తిగా దగ్ధమయ్యింది. అంతేకాకుండా, పంట పక్కన ఉంచిన నీటి పైప్‌లైన్‌కు సైతం నిప్పు అంటించినట్లు రైతు తెలిపారు. ఈ ఘటనలో పంటతో పాటు పైపులు కూడా పూర్తిగా కాలిపోవడంతో మల్లయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## పదవ తరగతి టాపర్ విద్యార్థినిని అభినందించిన గూండా శ్రీనివాస్

### 535 మార్కులు సాధించిన సింగరేణి హై స్కూల్ విద్యార్థి తన్వీర్

### తన్వీర్‌కు హెూమిబాబా చరిత్ర పుస్తకాన్ని అందజేత

**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)-** ప్రభుత్వ రంగ సంస్థల సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న కొత్తగూడెం సింగరేణి హై స్కూల్ విద్యార్థిని సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ జీఎం గుండా శ్రీనివాస్ అభినందించారు. గురువారం చుంచు పల్లి మండల పరిధిలోని రామాంజనేయ కాలనీకి చెందిన ఎస్.కె బషీరుద్దీన్ కుమార్తె అలియా తన్వీర్ ను తన కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో అభినందించారు.ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో535 మార్కులు సాధించి సింగరేణి హై స్కూల్ లోనే టాపర్ గా నిలిచింది. కొత్తగూడెం సింగరేణి హై స్కూల్లో టాపర్ కండిషన్ తన్వీర్ కు అభినందించడంతోపాటు హెూమీబాబా జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుమతిగా అందించి అలియా తన్వీర్, ఆమె తండ్రి బషీరుద్దీన్ ను అభినందించారు. ఈ సందర్భంగా జీఎం



గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ తన్వీర్ తండ్రి బషీరుద్దీన్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఎంతో కష్టపడి ఆడపిల్లలను చదివిస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.

## భజన మందిరంలో అన్నదానం ప్రారంభించిన కొత్వాల



**పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్) :** వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహెూత్సవాల సందర్భంగా పాల్వంచ మున్సిపాలిటీ పరిధి వెంగళరావు కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ మాత గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి భజన మందిరంలో గురువారం సుమారు 1000 మంది భక్తులకు అన్నదానం అనంతరం నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నదానం కార్యక్రమం ఎంతో పవిత్రమైనది అని అన్నారు. అన్నదానం తొ భాగవత్ సాక్షాత్కారం లభిస్తుందని అన్నారు. భగవంతుని పూజించే ఆరాధించే ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా దానం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దీగుట్ల వెంకటాచారి, అరిగె గోపికృష్ణ, ముత్యాల బ్రహ్మం, బండారు మురళి, పెద్దోజు సతీష్, తూముల రమేష్, జ్జోన్నోజు శంకరాచారి, బెల్లకొండ సుధాకర్, నాంపల్లి వేణు, జుజ్జురి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు సందు ప్రభాకర్, నందిని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఏ మెంబెర్ బాదర్ల జోషి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్ ) –** తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను రవాణా శాఖ బోర్డు సభ్యులు బాదర్ల జోషి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు, బ్రెడ్ పంచిన అనంతరం జ్యోతి అనాధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పెప్పర్ స్ప్రే ను సైతం ఎదుర్కొని పోరాడిన యోధుడు పొన్నం ప్రభాకర్ అని ప్రజల మనిషిగా, ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో ఉండే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, టెలికాం



బోర్డు సభ్యులు కనకరాజు, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, బాలాజీ, కున్సోత్ కిషన్, మాజీ కౌన్సిలర్ తలుగు అనిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు